దేశానికి ఏపీ రోల్‌మోడల్

- కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్
- కలిదిండి సచివాలయం–1లో గడప గడపకు మన ప్రభుత్వం





కలిదిండిలో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు ; పీఏసీఎస్ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, పక్కన తన్నీరు

కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సుపరిపాలనకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గీటురాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 157వ రోజు కలిదిండి–1 సచివాలయం పరిధిలో శుక్రవారం జరిగింది. మూడున్నరఏళ్ల ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఎమ్మెల్యే డీఎన్నార్ ఇంటింటికీ పంపిణీ చేశారు. ప్రజలు అడుగడుగున ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు..

దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలతో ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇంగ్లిషు విద్యను పేద ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. కులాలు, మతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. పదే పదే వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. సర్పంచ్ మసిముక్కు మారుతీ ప్రసన్న, ఎంపీటీసీ సభ్యుడు సఫాయితుల్లా, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టరు నంబూరి శ్రీదేవి, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, కైకలూరు ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు గద్దె ఆనందకుమార్, నాయకులు మండ నవీన్, కందుల వెంకటేశ్వరరావు, బోయిన రామకృష్ణ, నున్న కృష్ణబాబు, చిట్టూరి బుజ్జి, గౌరిపర్తి సుబ్బారావు, నామని అన్నవరం, వడ్లాని పార్థసారధి, బలే నాగరాజు, తహసీల్దారు తేజోమణి, ఎంపీడీవో సీతారాం కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కైకలూరు(కలిదిండి): రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కృష్ణా జిల్లా కేంద్ర సహాయ బ్యాంకు అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కలిదిండిలో నూతన పీఏసీఎస్ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షురాలు ఊర కల్యాణి ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చైర్మన్ తన్నీరు మాట్లాడుతూ జిల్లాలో పది ఉత్తమ పీఏసీఎస్‌లలో కలిదిండి ఒకటన్నారు. ఎమ్మెల్యే డీఎన్నార్ కోరిన మీదట కైకలూరు జగనన్న లేఅవుట్‌లో ఒక్కో లబ్ధిదారునికి రూ.2 లక్షలు కేడీసీసీ ద్వారా రుణాన్ని అందిస్తామన్నారు. అనంతరం కలిదిండి బ్యాంకు ద్వారా 10 మంది డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల చొప్పున నగదును పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ కేడీసీసీ బ్యాంకు రైతులకు అన్ని విధాల సాయపడుతుందన్నారు. కేడీసీసీ బ్యాంకు డీజీఎం ప్రభాకర్, ఏజీఎం ఎం.శ్రీనివాస్, కలిదిండి కేడీసీసీ బ్యాంకు మేనేజరు బాబీ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు(కలిదిండి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో పెద్దఎత్తున చేరుతున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కలిదిండిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన అనంతరం స్థానిక గండికోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 40 మంది పార్టీలో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇంటి నిర్మాణాలు పూర్తి చేయండి..

కైకలూరు(కలిదిండి): జగనన్న లే అవుట్‌లో త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. కలిదిండి లే అవుట్ వద్ద ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వలంటీర్లు, లబ్ధిదారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు.తక్కువ ధరలో ఇంటి నిర్మాణాలకు ఆర్త హోమ్స్ నిర్మాణ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. మండలంలోని కలిదిండి, పడమటిపాలెం, లోడిదిలంక, సంతోషపురం గ్రామాల్లో 17.94 ఎకరాల్లో 755 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందించామన్నారు.

క్లుప్తంగా

పెన్షనర్లు ఈకేవైసీ చేయించుకోవాలి

ఉప ఖజానా అధికారి మోహన్‌సింగ్



గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ఈకేవైసీ వివరాలను నమోదుకు ప్రభుత్వం వెసలుబాటు కల్పించిందని గుడివాడ ఖజానా కార్యాలయం ఉప ఖజానా అధికారి కే రాబర్ట్ మోహన్‌సింగ్ శుక్రవారం తెలిపారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ సీఎఫ్ఎంఎస్ నంబర్, ఆధార్‌ను అనుసంధానం చేసుకుని ప్రత్యేక యాప్ ద్వారా సొంత హ్యాండ్రైడ్ ఫోన్లోనూ, నెట్ సెంటర్లలో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. పెన్షనర్లు సీఎఫ్ఎంఎస్ నంబర్ తెలియనివారు, ఫోన్ నంబర్ అప్‌డేట్ చేసుకోని వారు ఖజానా కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

వీఆర్వోల సంఘ అధ్యక్షుడిగా తుర్లపాటి



పెదపారుపూడి: మండలం వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా భూషణగుళ్ల గ్రామ వీఆర్వో తుర్లపాటి భగవంతరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా యలమర్రు వీఆర్వో నరేంద్ర అమర్నాథ్‌ను, ఉపాధ్యక్షుడుగా మోపర్రు వీఆర్వో భూపతి ఆనందరావు, కోశాధికారిగా ఎస్ఎస్‌సి వెంకట్ ఎన్నికైయ్యారు. గుడివాడ డివిజన్ అధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్, వీఆర్వోలు ప్రసాద్, దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీల్లో ప్రతిభ



చెస్‌లో ప్రతిభ చూపిన విద్యార్థి కీర్తి

కైకలూరు(కలిదిండి): పాలిటెక్నిక్ అంతర జిల్లాల చెస్ పోటీల్లో డాక్టర్ వైఎస్సార్ పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థిని మల్లెల సాయి ఆదర్శ కీర్తి ద్వితీయ స్థానం సాధించిందని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ చెప్పారు. ఇటీవల విజయవాడలో చెస్ పోటీలు జరిగాయని తెలిపారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



పెదపారుపూడి: విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెదపారుపూడి గ్రామానికి చెందిన కొండ్రు నిర్మలకు వలంటీర్ అజ్మీరా గోపి శుక్రవారం పింఛన్ అందజేశారు. ఇటీవల నిర్మల అనారోగ్యం కారణంగా విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న వలంటీర్ సొంత ఖర్చులతో ఆసుపత్రికి వెళ్లి బెడ్‌పై ఉన్న నిర్మలకు పింఛన్ అందజేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా ఇంటింటికీ, వచ్చి ఇవ్వటామే కాకుండా నాలా ఆసుపత్రిలో ఉన్న వాళ్లకి వచ్చి ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని నిర్మల పేర్కొంది.

విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయాలి



గుడివాడటౌన్: ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక కోణంలో నైపుణ్యాలు దాగి ఉంటాయని వాటిని వెలికి తియ్యడానికి వారికి అవకాశం కల్పించాలని ఎంటర్ ప్రెన్యూర్ మైండ్‌సెట్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎమ్‌డీపీ) జిల్లా మేనేజర్ జే భాను కిరణ్ అన్నారు. స్థానిక గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం ఎస్‌సీఈఆర్టీ, ఎస్ఎస్ఏ సంయుక్త ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచేందుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అతి తక్కువ ఖర్చుతో పుష్పగుచ్చాలు, పూలదండలు, కాగితపు సంచులు, పూలకుండీలు తదితర చేతి పనులను ఆయన నేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధమైన శిక్షణ ఇవ్వడం వలన వారిలో దాగిఉన్న సహజ సృజనాత్మకత వెలికి తీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎం.ప్రమీలారాణి, ఉపాధ్యాయులు జి.రంగవల్లి కుమారి, బి. రాజారత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి వార్షికోత్సవాలు

మండవల్లి: మండవల్లిలో నాగసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయప్రాంగణంలో శ్రీ కనకదుర్గా అమ్మవారి సప్తమ వార్షికోత్సవం శనివారం, ఆదివారం జరుగుతాయని ఆలయ అర్చకులు చాగంటి శ్రీనివాస్ శుక్రవారం పేర్కొన్నారు. 4న అమ్మవారు, అయ్యావార్లకు పెళ్లి అలంకరణ చేయనున్నట్లు తెలిపారు. 5న ఉదయం మహాపాశుపత సహిత రుద్రహోమం, మృత్యుంజయ హోమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాత్రి 7 గంటలకు అమ్మవారు, మల్లేశ్వర స్వామిల కల్యాణం వైభవోపేతంగా నిర్వహిస్తామన్నారు. 6న రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి పుష్పోత్సవం జరుగుతుందని చెప్పారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఏపీ స్టేట్ అగ్రికల్చర్ విషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి



కొతవరంలో రైతులతో మాట్లాడుతున్న నాగిరెడ్డి

గుడ్లవల్లేరు: రైతు సంక్షేమమే వై.ఎస్.జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం కొతవరంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం ద్వారా చేపట్టిన రీసర్వేను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. గ్రామంలోని రైతులు, ప్రజలతో రీసర్వేపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల నుంచి మంచి స్పందన వస్తున్న ఈ సర్వేను కొంతమంది పని కట్టుకుని కావాలని ప్రభుత్వాన్ని కబ్జాల పేరిట ఇరుకున పెట్టేందుకు విఫల యత్నం చేస్తున్నారని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో ఈ సర్వే వలన కలిగే ఉపయోగాలను తెలుసుకునేందుకే ఈ సమీక్షను చేపట్టామని నాగిరెడ్డి తెలిపారు. బ్రిటిషు ప్రభుత్వంలో నిర్వహించిన భూముల సర్వే వందేళ్లు అయ్యిందని పేర్కొన్నారు. ఆ తర్వాత మళ్లీ జగన్ పాలనలోనే రీసర్వే జరుగుతుందని గుర్తు చేశారు. ఈ సర్వే వలన కబ్జాదారులకు చెక్ పెట్టే విధంగా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. పాత తరహా సర్వేకు కాలం చెల్లిందని జగన్ ప్రభుత్వం రోవర్ ద్వారా శాటిలైట్ చేస్తుందన్నారు. పాసు పుస్తకాలో సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. స్థానిక ఆర్బీకేను ఆయన పరిశీలించారు. వ్యవసాయ మిషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, టెక్నికల్ సెక్రటరీ పి.శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాఘవరావు, డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, డీటీ బి.కనకదుర్గ, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని, సర్వేయర్లు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమన్వయంతో పథకాలు అమలు చేయండి

ఎంపీపీ గద్దే పుష్పరాణి



మాట్లాడుతున్న ఎంపీపీ పుష్పరాణి, పక్కన జెడ్పీటీసీ రామకృష్ణ

గుడివాడరూరల్: సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాధానం ఇచ్చారు. అనంతరం ఎంపీపీ పుష్పరాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నవరత్న పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సీఎం బాటలోనే ప్రజా ప్రతినిధులు, అధికారులు పయనించాలన్నారు. జగనన్న గృహ నిర్మాణ పథకం, పెన్షన్లు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు తదితర మౌలిక వసతులపై దృష్టిసారించాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలేత్తకుండా అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు అధికారులపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీడీవో అనగాని వెంకటరమణ, వైస్ ఎంపీపీలు భట్టు నాగమల్లేశ్వరి, గుంజా వంశీధర్, మండల విద్యుత్‌శాఖ ఏఈ సురేష్, ప్రజాప్రతినిదులు, మండల పరిషత్ అధికారులు, మండలస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

గ్రామదర్శినిలో ప్రత్యేకాధికారి శ్రీధర్



సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శ్రీధర్

పెదపారుపూడి: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా అధికారులు పని చేయాలని గ్రామదర్శిని ప్రత్యేకాధికారి, జిల్లా సివిల్ సప్లయిస్ డీఎం శ్రీధర్ అన్నారు. పెదపారుపూడి శుక్రవారం గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్ల నిర్మాణా పనులు పూర్తి చేశారని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో వసతులను తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు తెలుసుకున్నారు. నూతన సచివాలయ నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నించి సమాధానాలు రాబాట్టారు. సచివాలయంలో ప్రభుత్వ పథకాల అమలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.నాగభూషణం, వీఆర్వో చాట్ల అజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు



విన్నర్లుగా నిలిచిన త్రోబాల్ బాలికల జట్టు



విన్నర్లుగా నిలిచిన టెన్నికాయిట్ బాలికల జట్టు

గుడివాడటౌన్: స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ పాలిటెక్నికల్ కళాశాలలో ఈనెల 2న ప్రారంభమైన జిల్లాస్థాయి క్రీడల పోటీల్లో వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ పోటీల్లో త్రోబాల్ బాలికల విభాగంలో గుడవర్రు జిల్లా పరిషత్ పాఠశాల జట్టు విన్నర్స్‌గా, వానపాముల జిల్లా పరిషత్ పాఠశాల జట్టు రన్నర్స్‌గా నిలిచారు. టెన్నికాయిట్ బాలికల విభాగంలో గుడివాడ రూరల్ మండలం గంగాధరపురానికి చెందిన జెడ్పీ పాఠశాల బాలికల జట్టు విన్నర్స్‌గాను నందివాడ జెడ్పీ పాఠశాల బాలికలు రన్నర్స్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ ఎం.నాగు తెలిపారు. శనివారం బలుర విభాగంలో కబడ్డీ, వాలీబాల్ ఫైనల్స్ జరుగుతాయి. 35 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని వివరించారు.

5న పిల్లల వైద్యశిబిరం

ముదినేపల్లి రూరల్: స్థానిక వీ కన్వెన్షన్ హాలులో 5న పిల్లల ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్, మెడికల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన అంకుర, రెయిన్‌బో, గుడివాడ ఉమా ఆసుపత్రులకు చెందిన పిల్లల వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షల అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.

ఘనంగా సత్యదేవుని రాయబారోత్సవం

గుడ్లవల్లేరు: శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారి రాయబారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారు వివిధ రకాల పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత స్వామివారికి వేద పండితులు విశేషాభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



గుడివాడటౌన్: వైజ్ఞానిక ప్రదర్శనలో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి మొదటి స్థానం కైవసం చేసుకున్నట్లు ఏఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ తెలిపారు. కళాశాల యాజమాన్యం బహుమతులు సాధించిన విద్యార్థులను శనివారం నిర్వహించిన సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 2వ తేదీన నిర్వహించిన విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో పోస్టర్ ప్రజెంటేషన్‌లో పీఎస్‌వీ శ్యామ్‌ప్రసాద్, జీబీఎస్ఏ మణికంఠ, జీబీఎస్ హర్షిత మొదటి స్థానం, స్పాట్ ఫొటోగ్రఫీలో ఎం.సతీష్‌కుమార్, గెస్సింగ్ పోటీలోఎం అర్పిత, పి.సుచిత్ర, డ్యాన్స్ పోటీలో కె.జ్యోతిర్మయిలు మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 170 కళాశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు. కళాశాల కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, భౌతికశాస్త్ర విభాగాధిపతి కె.అనిల్‌కుమార్, డాక్టర్ ఆర్ఎస్‌ఏ.ప్రసాదు, కె.రూప, కుమారి, బి శ్రీదేవి, బి.దివ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాల రక్షణకు హెల్మెట్ దోహదం : ఎస్ఐ షణ్ముఖ సాయి

ముదినేపల్లి రూరల్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు రక్షించుకోవచ్చని ఎస్ఐ షణ్ముఖసాయి అన్నారు. స్థానిక స్వామి ఐటీఐ కళాశాలలో ప్రిన్సిపాల్ కూనపురెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన హెల్మెట్‌పై అవగాహన సదస్సులో మాట్లాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాల్లో సరైన భద్రతా చర్యలు చేపట్టని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పటికీ ప్రాణాలకు పూర్తి రక్షణ ఉంటుందన్నారు. దీనిపై విద్యార్థులు ఇతరులకు అవగాహన కల్పించేందుకు కృషిచేయాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ కూనపురెడ్డి హరిత, అధ్యాపకులు ఓలేటి మణిభీమరాజు, బోయిన కృష్ణ మనోహర్, గంధం నాగ వెంకటశివ, విజయదుర్గ, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆహార పొట్లాల పంపిణీ



పామర్రు: దాతల సౌజన్యంతో నిరుపేదలైన వారికి ఆహారపు పొట్లాలను అందజేయటం అభినందనీయమని విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సంగంసుబ్బారెడ్డి అన్నారు. స్థానిక సంఘ కార్యాలయం వద్ద దాత సహకారంతో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. నాగాయలంక మండలం నంగేగడ్డ వాస్తవ్యులు సనకా నరసింహారావు జ్ఞాపకార్థం కుమారులు సనకా రఘురాం ప్రసాద్, శ్రీనివాసరావుల ఆర్థిక సహాయంతో 50 మంది పేదలకు ఆహారపు పొట్లాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వైఎస్ బోసు, ప్రధాన కార్యదర్శి ఎన్ నాగిరెడ్డి, కోశాధికారి కే వీరయ్య, సభ్యులు బీ సీతారామిరెడ్డి, బీ రాధాకృష్ణారెడ్డి, వీ నాగేశ్వరరావు, టీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రంగారావు

గుడివాడటౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని మల్లాయిపాలెం లే- అవుట్‌లో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి టీవీ రంగారావు కోరారు. స్థానిక కైకాల కళామందిరంలో సచివాలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లే అవుట్‌లో మొత్తం 4,128 ప్లాట్లు పొందిన లబ్ధిదారులు మార్చి 21లోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రోజూ సచివాలయ సభ్యులు బృందాలుగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ సహకారాన్ని లబ్ధిదారులకు వివరించాల్సిన బాధ్యత సిబ్బందిదేనన్నారు. సచివాలయ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు సంయుక్తంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి ఎంపీడీవో వెంకట రమణ



ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకట రమణ

గుడివాడరూరల్: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ కోరారు. మండలంలోని రామనపూడి హౌసింగ్ లేఅవుట్లో మెగా గ్రౌండింగ్ సందర్భంగా ఎంపీడీవో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బిల్లుల మంజూరు విషయంలో సిబ్బంది లబ్ధిదారులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విశ్వనాథ్ లేని లోటు తీరనిది



ఎలకుర్రులో విశ్వనాథ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కేడీబీ ట్రస్టు నిర్వాహకులు



విశ్వనాథ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సినీ దర్శకుడు విశ్వనాథ్‌కు నివాళులు

ఎలకుర్రు(పామర్రు): కళాతపస్వి తెలుగు సినీరంగ దిగ్గజం, రచయిత, నటుడు, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కాశీనాథుని విశ్వనాథ్ (92) లేని లోటు తీరనిదని ఎలకుర్రు కేడీబీ ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎలకుర్రు గ్రామంలోని కేడీబీ ట్రస్టు ఆవరణలో విశ్వనాథ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయనకు విశ్వవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన శంకరాభరణం సినిమా విడుదలయింది కూడా ఫిబ్రవరి 2వ తేదీ అని గుర్తు చేశారు. సుమారు 50కి పైగా సినిమాలకు దర్శకత్వం వహించారన్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఎలకుర్రు గ్రామంతో ఆయనకు సత్ సంబంధాలు ఉన్నాయని తెలిపారు. కేడీబీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే విశ్వదాత అవార్డును గతంలో ఆయనకు అందజేశామని గుర్తుచేశారు. కేడీబీ ట్రస్టు సభ్యులు, దివ్యాంగుల సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక ఎస్పీ బాలు కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శు సొంపాటి బెనర్జీ, వీరంకి బుల్లెయ్య ఆధ్వర్యంలో విశ్వనాథ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సినీపరిశ్రమలో ఆయన సేవలను కొనియాడారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో తెగుళ్ల నివారణ

గూడూరు: మినుము పంట సాగులో కనిపిస్తున్న కాండం గజ్జి తెగులు, బూడిద తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా లాంఫామ్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఆర్ఏఆర్ఎస్) ప్రిన్సిపల్ సైంటిస్ట్ పి.వెంకట్రావు, ఉయ్యూరు డాట్ సెంటర్ కో–ఆర్డినేటర్ ఎం.నందకిషోర్ అన్నారు. లాంఫామ్ ఆర్ఏఆర్ఎస్, ఉయ్యూరు డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు సంయుక్త క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా శుక్రవారం గూడూరు గ్రామంలోని మినుము పైరును పరిశీలించారు. పైరులో కాండం గజ్జి, బూడిద తెగులును గుర్తించిన శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వీటి నివారణకు సూచనలు చేశారు. తేలికపాటి నేలల్లో కార్బండిజం ఒక గ్రాము రసాయనం లీటరు నీటిలో కలిపి మొక్క మొదలులోని నేల తడిచేలా పిచికారీ చేయాలన్నారు. బరువు నేలల్లో మెటల్ ఆక్సిల్+ ఎం–45 మందు లీటరు నీటిలో 1.2 గ్రాములు మిశ్రమంగా చేసి పిచికారీ చేయాలని చెప్పారు. బూడిద తెలుగు నివారణకు లీటరు నీటిలో హెక్సకొనజోల్ రెండు మిల్లీ లీటర్లు మిశ్రమం చేసి పిచికారీ చేయాలన్నారు. తద్వారా తెగుళ్లను నివారించి అధిక దిగుబడులు సాధించాలని రైతులకు వారు విజ్ఞప్తి చేశారు.